


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 1.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 37 ‖ వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పగలు 3-30 వరకు. నక్షత్రం: మృగశిర ఉదయం 10-23 వరకు, తదుపరి ఆరుద్ర, వర్జ్యం: రాత్రి 7-01 నుంచి రాత్రి 8-39 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 11-29 నుంచి రాత్రి 1-09 వరకు. రాహుకాలం: పగలు 1-58 నుంచి పగలు 3-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి ఉదయం 11-05 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-22 నుంచి సాయంత్రం 4-13 వరకు. అమృతకాలం: రాత్రి 12-44 నుంచి రాత్రి 2-22 వరకు.

# నిండు సభలో ఆడబిడ్డలకు అవమానం



# షేమ్ షేమ్.. సీఎం!



## బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి అభ్యంతరకర వ్యాఖ్యలు

## అసెంబ్లీలో తీవ్ర గందరగోళం.. తమకు మాట్లాడే చాన్స్ ఇవ్వలేదన్న మహిళా సభ్యులు

### సభలో సబిత తీవ్ర భావోద్వేగం.. తననెందుకు టార్గెట్ చేస్తున్నారని ఆక్రోశం

### పోడియంలో బైఠాయింపు..భగ్గుమన్న బీఆర్ఎస్.. సీఎం క్షమాపణకు డిమాండ్

**అది గౌరవ సభ!... ఆయన చీఫ్ మినిస్టర్!**


అందరూ కొలువుదీరిన నిండు సభలో తెలంగాణ ఆడబిడ్డలకు అవమానం, అన్యాయం జరిగింది. సాక్షాత్తూ ప్రభుత్వాన్ని నడిపే ఇద్దరు పెద్దలు.. సీనియర్ సభ్యులైన మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో తెలంగాణ సమాజం నివ్వెరపోయింది. ద్రవ్య వినిమయబిల్లుపై జరుగుతున్న చర్చకు సంబంధం లేకున్నా సభానాయకుడే స్థాయి మరిచి మహిళా ఎమ్మెల్యేలను టార్గెట్ చేయడం ఒక రకమైన బజారు భాష మాట్లాడటం తీవ్ర వివాదాస్పదమైంది.

బడ్జెట్ సెషన్‌లో పద్దుల మీద జరగాల్సిన చర్చ హద్దులు దాటింది. తమ వైఫల్యాలను ప్రధాన ప్రతిపక్షం ఎండగడుతుంటే అధికారపక్షానికి ఆవేశమే మిగిలింది. సీరియస్ అంశాలపై సీనియర్ సభ్యులు మాట్లాడుతున్న ప్రతీసారి స్వయంగా ముఖ్యమంత్రే జోక్యం చేసుకుని విషయాన్ని పక్కదారి పట్టించడం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నుంచే కనిపిస్తున్నది. బుధవారం ఈ ధోరణి మరింత చెలరేగింది. హోదాను మరిచి ముఖ్యమంత్రి, మంత్రిగణం చిల్లర వ్యాఖ్యలకు దిగారు. చర్చతో, సబ్జెక్ట్‌తో సంబంధంలేకుండా సభలో నోరుపారేసుకున్నారు.

స్వతహాగా సౌమ్యురాలు, రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞురాలు సబితా ఇంద్రారెడ్డి. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ కోసం గొంతెత్తిన నికార్సైన పట్లోళ్ల ఇంద్రారెడ్డి సతీమణి. చిన్న వయసులోనే భర్త అకాలమరణంతో దు:ఖాన్ని దిగమింగుకొని రాజకీయాల్లోకి వచ్చి రాణించిన ధీర. ఆమెపై ముఖ్యమంత్రి దిగజారుడు వ్యాఖ్యలకు దిగారు. ఆమెతోపాటు మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డినీ ఉద్దేశించి మాటలు జారారు. నమ్మితే నిండా ముంచే అక్కలు అంటూ మహిళా నేతల విశ్వసనీయతపై విషం కక్కారు. వారి మాట వింటే జూబ్లీ బస్టాండేనంటూ వీధిభాషను వాడారు. శాసనసభను ప్రత్యక్షంగా వీక్షిస్తున్న వేలమంది ఈ వాఖ్యలతో ఒక్కసారిగా విస్తుపోయారు. రేవంత్ దృష్టిలో టీడీపీ నుంచి తాను కాంగ్రెస్‌లోకి రావడం కరెక్టేనట! అయితే సబిత కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లడం మోసమట! ఇలా సాగాయి సీఎం వ్యాఖ్యలు.

రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తంచేస్తుండగానే, సబిత ప్రతిస్పందిస్తుండగానే.. 'ఏం మొహం పెట్టుకుని మాట్లాడుతున్నవ్' అంటూ ఏకవచన ప్రయోగానికి దిగారు డిప్యూటీ సీఎం భట్టి. సబిత బీఆర్ఎస్‌లోకి పోవడం వల్ల తనకు ప్రతిపక్ష నేత హోదా దక్కకుండా పోయిందన్నది ఆయన బాధ. అటు మంత్రులు సీతక్క, దుద్దిళ్ల.. రేవంత్ వ్యాఖ్యలను సమర్థించే పనిలో మరింత వివాదాస్పదంగా మాట్లాడారు. 'బయట చాలామంది అక్కలున్నరు. వారి గురించే సీఎం మాట్లాడారు. మీగురించి కాదు' అంటూ మొండివాదనకు దిగి తద్వారా యావత్తు తెలంగాణ మహిళలను కించపరిచారు.

› 2





బుధవారం అసెంబ్లీమీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, గంగుల, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, కౌశిక్‌రెడ్డి తదితరులు

**సీఎం క్షమాపణ చెప్పాలి**

నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

**అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండే**

కేటీఆర్ వెనకాల ఉండే అక్కలు ఇక్కడ (గతంలో అధికారపక్షంలో) ఉండి చెప్పీ చెప్పీ ఇక్కడ ముంచే అక్కడికి తేలింద్రు. ఆ అక్కల మాటలు విన్నడనుకో జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవలసి వస్తది. - సీఎం రేవంత్‌రెడ్డి



సీఎం అసలు సబితా ఇంద్రారెడ్డి, సునీత పేర్లను ప్రస్తావించలేదు. కేటీఆర్ వెనకాల వాళ్లు అంటే సబిత, సునీత అనే ఎందుకు అనుకోవాలి. సభ బయట ఉన్నవాళ్లు కూడా కావొచ్చు. - -మంత్రి శ్రీధర్‌బాబు



నీ స్వార్థం, నీ అధికారం కోసం.. ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నవ్! - సబితను ఉద్దేశించి ఏకవచనంతో భట్టి

# సబిత కంటతడి

## అక్కలను నమ్మితే బతుకు బస్టాండా ?.. భట్టి అలాంటి వ్యాఖ్యలెలా చేస్తారు ?

### ఇది యావత్తు తెలంగాణ ఆడబిడ్డలకు అవమానం.. సబిత ఆవేదన

ఈ సీఎం ఎక్కడి నుంచి వచ్చారో మర్చిపోయారా? మా ఖర్మకొద్దీ అసెంబ్లీకి వచ్చాం. నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నావ్? ఏం మోసం చేశాం. ఎవర్ని ముంచాం? అసెంబ్లీలో గంట సమయం ఇవ్వండి.. మా కుటుంబం చరిత్ర ఎటువంటిదో చెప్తా. - సబితా ఇంద్రారెడ్డి

25 ఏండ్లు నేను, సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ జెండా మోశాం. అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తలను కాపాడుకున్నాం. ఏ పార్టీలో ఉన్నా కమిట్‌మెంట్‌తో పనిచేశాం. మమ్మల్ని రాజశేఖర్‌రెడ్డి రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. మహిళలను ప్రోత్సహించారు. ఆ తర్వాత నన్ను, సబితాఇంద్రారెడ్డిని, డీకే అరుణను అవమానించి వెళ్లగొట్టారు. మేము బీఆర్ఎస్ పార్టీలో చేరి బీఫామ్‌పై ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వచ్చాం. సీతక్క ఏ పార్టీ నుంచి వచ్చారో ప్రజలకు తెలుసు. మహిళలు ఎంత పని ఉన్నా అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కడతారు. అలాంటి మహిళలను అసెంబ్లీలో అవమానించారు. అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి క్షమాపణ చెప్పాలి. - సునీతాలక్ష్మారెడ్డి



**హమాస్ చీఫ్ హనియా హతం**


- ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని నివాసంపై వైమానిక దాడి
- ధ్రువీకరించిన ఇరాన్, హమాస్
- ఇజ్రాయెల్ పనేనని ఆరోపణ › 7
- ప్రతీకారం తప్పదని హెచ్చరిక



**యూపీఎస్సీ చీఫ్‌గా ప్రీతి సుడాన్** › 7

**రిజిస్ట్రేషన్ శాఖలో భారీగా బదిలీలు**

8 మంది జిల్లా రిజిస్ట్రార్లకు స్థానచలనం › 11



## ఈ ప్రభుత్వం ఒక్క ఉద్యోగమిచ్చినట్టు నిరూపించినా

# రాజకీయం వదిలేస్తా!

## నాతో అశోక్‌నగర్ వచ్చేందుకు సీఎం సిద్ధమా.. కేటీఆర్ సవాల్



- 8 నెలల్లో సర్కార్ ఒక్క ఉద్యోగం ఇయ్యలే
- మందికి పుట్టిన వారిని మా బిడ్డలంటున్నరు
- ఉద్యోగాలెవరిచ్చారో సిటీ లైబ్రరీలో అడగండి
- మేం 1.82 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం
- కాంగ్రెస్ చెప్పుకునే 35 వేలూ మేమిచ్చినవే
- పదేండ్లలో 1.6 శాతం అప్పు మాత్రమే చేశాం
- అభివృద్ధిని దాచి దివాలా తీసిందంటే మీకే నష్టం
- బీఆర్ఎస్ హయాంలో రైతులకు స్వర్ణయుగం
- 8 నెలల్లో 388 మంది అన్నదాతల ఆత్మహత్య
- 'మూసీ' బడ్జెట్ 1.5 లక్షల కోట్లకు ఎలా పెరిగింది?
- డీపీఆర్‌పై భట్టి, శ్రీధర్‌బాబు విరుద్ధ మాటలు
- కేసీఆర్ ఫోబియా వీడి అభివృద్ధిపై దృష్టిపెట్టండి

**ఎవరూ చెరపలేని చరిత్ర కేసీఆర్‌ది**

కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేసీఆర్ ఫోబియా పట్టుకున్నది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తమంటున్నరు.. మీరు చెరిపేయలేని, దాచలేని, తుడిపేయలేని ఆనవాళ్లు కేసీఆర్‌వి. కాళేశ్వరం జల సవ్వడిలో కేసీఆర్.. మిషన్ కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. మిషన్ భగీరథ నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడుల్లో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మె విద్యుత్తు వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ వైద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధపు రాజసంలో కేసీఆర్.. ఎక్కడ చెరిపేస్తారు? ఎలా చెరిపేస్తారు? - కేటీఆర్

హైదరాబాద్, జూలై 31 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చినట్టు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కాంగ్రెస్ మంత్రివర్గం ఏం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను మైనస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్ల లెక్కలు చెప్పాలని సవాలు చేశారు. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ.. '35వేల ఉద్యోగాలు ఇచ్చామని బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. ఇవి ఎక్కడిచ్చారు? ఎలా ఇచ్చారు?' అని ప్రశ్నించారు. స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ 20.12.2022న ఇస్తే 23.8.2023న పరీక్ష పెట్టారని తెలిపారు. సింగరేణి ఉద్యోగాలకు 22.6.2022లో నోటిఫికేషన్ ఇస్తే, తుది పరీక్ష సెప్టెంబర్ 2022లో పెట్టారని చెప్పారు. పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఏప్రిల్ 2022న ఇచ్చారని, ప్రిలిమ్స్ ఆగస్ట్ 2022లో, › 10వ పేజీలో



# హైదరాబాద్‌లో మరో రేప్


**సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై లైంగికదాడి**

**సినిమాల్లో అవకాశం ఇప్పిస్తానంటూ పలుమార్లు అఘాయిత్యం**

**వరుస ఘటనలతో భద్రత ప్రశ్నార్థకం**

శేరిలింగంపల్లి, జూలై 31: సినిమాల్లో అవకాశం ఇప్పిస్తానని నమ్మించి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడిన సంఘటన హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన దంతలూరి సిద్ధార్థవర్మ (30) కొన్నాళ్లుగా హైదరాబాద్ కొండాపూర్ రాఘవేంద్రకాలనీలో › 11వ పేజీలో

# కామాంధుడికి ఉరే సరి!



- చిన్నారిపై లైంగికదాడి, హత్యకేసులో సంచలన తీర్పు
- కింది కోర్టు శిక్షను ఖరారు చేస్తూ హైకోర్టు జడ్జిమెంట్ › 11
- తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలిసారి

**• కొత్త గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ**



రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే. అనంతరం గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన సీజే

## ఇవేం స్కామ్‌లు..

# మీదేం కత!

### కర్ణాటక సీఎం, డిప్యూటీలకు హైకమాండ్ తలంటు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 31 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌పాలిత కర్ణాటక స్కామ్‌లకు కేంద్రబిందువుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం సిద్ధరామయ్య కుటుంబంపై ముడా భూకుంభకోణం ఆరోపణలు రావడం, ఎస్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (మహర్షి వాల్మీకి షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)లో కోట్ల రూపాయలు చేతులు మారాయన్న వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్ర ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి › 7వ పేజీలో

## సీఎం జవాబు లేకుండానే ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం

ఎంఐఎం, బీజేపీ, సీపీఐ సభ్యులకూ దక్కని అవకాశం.. నేడు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం › 3

## 270 వయనాడ్‌లో తవ్వినకొద్దీ మృతదేహాలు

ఒకరినొకరు హత్తుకొని మృత్యుఒడిలోకి.. › 7